31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
గురువారం,సెప్టెంబర్ 03 ,2026


## అల్ఫోర్స్ విద్యార్థికి చెస్
# ర్యాపిడ్ ఫార్మాట్‌లో అంతర్జాతీయ ఫీడే రేటింగ్




**చురకలు విలేఖరి, కరీంనగర్, సెప్టెంబర్, 01:** విద్యార్థులకు క్రీడలు చాలా ఉపయోగపడ తాయని మరియు ఒత్తిడి నుండి ఉపశమనం కలి గించడమే కాకుండా రోజు వారి కార్యకలా పాలను చాలా హుషారుగా చేయడానికి దోహద పడతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థికి చెస్ లో అంతర్జాతీయ ఫిడే ర్యాంకింగ్ రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వివిధ స్థాయిలలో విజయాలను నమోదు చేయడానికి సహకరిస్తాయని. ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొనా లని మరియు క్రీడల పట్ల -మిగతా 2లో



## ప్రజా పాలన కాదు..
# ప్రజా వంచన పాలన

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 2:** రాష్ట్రంలో ప్రజా పాలన కాదు ప్రజా వంచన పాలన నడుస్తోందని, ఇది ఆరంభం మాత్రమే, రేవంత్ రెడ్డి గద్దె దిగే వరకు పోరాటం ఆగదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాలను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. జగిత్యాల కొత్త బస్టాండ్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో, ప్రభుత్వ వైఫల్యాల ప్లకార్డులతో, బీఆర్ఎస్ జెండాలతో ర్యాలీ కొనసాగింది. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట జరిగిన సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్ద కాలం కేసీఆర్ తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపారని, వెయ్యి రోజులైనా ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని విమర్శించారు. రైతు -మిగతా 2లో

# అవినీతి వేళ్లు... వసూళ్లే ఆనవాళ్లు

**-జిల్లాలో ఆ తహసీల్దార్లకు అంతా 'మామూళ్లే' పనికోరేటు**
**-ఏసిబి దాడులు జరుగుతున్న మారని తీరు**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 2 : జిల్లాలో అవినీతి నిరోధకశాఖ అధికారులు వరుస దాడులు చేస్తున్నా ఆ తహసీల్దార్ల తీరులో ఏ మాత్రం మార్పు కన్పించడం లేదన్న విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని మండలాల్లోని రెవెన్యూ కార్యాలయాల్లో చేయి తడుపనిదే పనులు జరగడం లేదని, తడపకుంటే నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. భూముల రిజి స్ట్రేషన్లు, వారసత్వ ముటేషన్లు, కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రాలు, పాస్ పుస్తకాల్లో తప్పులు సరిదిద్దడానికి, సాదా బైనామాల క్రమబద్ధీకరణలో, రేషన్ కార్డుల జారీలో, మిగుల భూములుగా ధరణిలో నమోదు చేసిన అసలు పట్టాదారులకు తిరిగి పట్టాదారులుగా నమోదు చేసి పట్టా పాస్ పుస్తకాలు జారీ చేసేందుకు, తప్పుడు ఫిర్యాదులతో నిషేధిత జాబితాలో చేర్చిన విషయాల్లో, ఇతర రెవెన్యూ సేవలకు సంబంధించిన పనుల్లో -మిగతా 2లో

# భార్యను హత్య చేసిన భర్త





కారుతో ఢీ కొట్టి అనంతరం కత్తితో పొడిచి హత్య
అడ్డు వెళ్లిన అత్తకు కత్తిపోట్లు ఆస్పత్రికి తరలింపు
నిందితుడు సురేష్ కారుతో పరార్
కుటుంబ కలహాలే హత్యకు కారణమా ?
అడ్డు వెళ్లిన దేవయ్యను కత్తితో బెదిరింపు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 02 :** ఎల్లారెడ్డిపేట మండలం పదిర వడ్డెర కాలనీలో ముస్తాబాద్ మండలం చిన్న చీకోడు గ్రామానికి చెందిన పల్లేపు సురేష్ (30)అతని భార్య జ్యోతి (26 ) ని బుధవారం రాత్రి 8 :00 గంటల ప్రాంతంలో మొదట కారుతో ఢీ కొట్టి కిందపడిపోయి ఉన్న ఆమెను కత్తితో పొడిచి హత్య చేశాడు. అడ్డు వెళ్లిన అతని అత్త గండికోట ఎల్లవ్వ (60 )ను కత్తితో పొట్ట భాగంలో పొడిచి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వడ్డెర కాలినీకి చెందిన దేవయ్య ఆయనను పట్టుకోడానికి ప్రయత్నించగా కత్తితో బెదిరించి కారుతో పారిపోయాడని ప్రత్యక్ష సాక్ష్యులు చెప్పారు. అతని భార్య జ్యోతి హత్యకు కుటుంబ కలహాలే కారణం అని తెలుస్తుంది. కుటుంబ కలహాలతో ఆమె గత రెండు మూడు రోజుల క్రితం పుట్టింటికి పదిర గ్రామానికి వచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బుధవారం రాత్రి 7:50 అలా ప్రాంతంలో కారులో వచ్చిన పల్లెపు సురేష్ రోడ్డు ప్రక్కన నిలబడి ఉన్న అతని భార్య జ్యోతిని క్షణాల్లో కారుతో గుద్ది కత్తితో పలుమార్లు పొడిచి హత్య చేశాడని రక్తపు మడుగులో పడి ఉన్న ఆమె అక్కడికక్కడే మరణించిందని అక్కడే ఉన్న అతని అత్త గండికోట ఎల్లవ్వ అడ్డుకునే ప్రయత్నం చేయగా ఆమెను కూడా కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపింది. హత్య చేసిన నిందితుడు సురేష్ హత్యకు ఉపయోగించిన కత్తిని ఘటన స్థలంలో వదిలి కారుతో పారిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు, మృతురా లికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు, ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట ఎస్సై రమేష్ గౌడ్, ఘటన స్థలానికి చేరుకొని ప్రాణాలతో కొట్టుమి ట్టాడుతున్న గండికోట ఎల్లవ్వను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు, అక్కడి నుంచి పరిస్థితి విషమంగా ఉండడంతో ఎల్లవ్వను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఘటనా స్థలంలో నిందితుడు వదిలి ఉన్న కత్తిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# అవినీతి వేళ్లు...

**మొదటిపేజీ తరవాయి...** లంచాల వసూళ్లు కొనసాగుతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ బియ్యం, అక్రమ ఇసుక, మట్టి రవాణాల్లో సహకరిస్తూ మామూళ్లు వసూలు చేస్తున్నట్లుగా ఆరోపణలుండగా, వీటిపై ఏసిబి దృష్టి సారించినట్లుగా ప్రచారం జరుగుతుంది. జిల్లాలోని ఓ ముఖ్య పట్టణ తహసీల్దార్ ఆ కార్యాలయ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వివిధ పనులకు వచ్చే ప్రజల నుంచి మధ్యవర్తుల ద్వారా, ఓ గిర్దావర్ ద్వారా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, పని చేసుకొని వెళ్తున్న వారు చెబుతున్నారు. ఈ తహసీల్దార్ ఇతర జిల్లాలో పని చేసిన కాలంలో అవినీతి నిరోధక శాఖకు పట్టుబడినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ భూ రిజిస్ట్రేషన్లకు వచ్చే ప్రజల నుండి అధికారంగా చెల్లించాల్సిన రుసుములతో పాటు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, వివాదస్పద భూములు, అధిక విలువ ఉండేవి అయితే రూ.లక్షల్లో వసూలు చేస్తున్నట్లు సమాచారం. పట్టణానికి చెందిన ఓ మాజీ కౌన్సిలర్ బావ తాను అమ్మిన భూమిలో కొన్ని గుంటలు తీసివేయాలని దరఖాస్తు ఇస్తే ఓ అధికారి రూ.30 వేలు వసూలు చేశాడని, అందులో పెద్దసారుకు రూ.25వేలు, నాకు వచ్చేవి రూ.5వేలే కదా అన్నాడని సదరు మాజీ కౌన్సిలర్ బావ కార్యాలయం వెలుపలకు వచ్చి అక్కడికి పనులపై వచ్చే వారి ముందు తన గోడు వ్యక్తం చేయడం, ఇలాగే పలువురు తమ పనులు చేతులు తడుపందే కావడం లేదని వాపోతున్నారని, ఇలా సదరు తహసీల్దార్ సంపాదన నెలకు రూ.లక్షల్లో ఉంటుందని, ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించడానే ప్రచారం జరుగుతుంది. భూమి రిజిస్ట్రేషన్కు సంబంధించిన పని కోసం ఓ మండల ఇన్చార్జి తహసీల్దార్ రూ.10వేలు లంచం తీసుకొని పట్టుబడినప్పటికీ ఆ మండలంలో రెవెన్యూ పనుల్లో ఇంకా అదే ఆనవాయితీ కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఒక ప్రధాన మండలంలోని గ్రామ పరిపాలనాధికారి రూ.5వేలు లంచం తీసుకొని ఏసిబికి పట్టుబడగా ఆ ఉద్యోగి సంబంధితులు సంబంధించిన ముఖ్య అధికారి ప్రతి పనికి తనకు ముట్టచెబితేనే పని అవుతుందని హుకుం జారీతోనే మా వాడు బలయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గతంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్గా ఓ మండలంలో పని చేస్తున్న కాలంలో ఓ విదేశీ వనితకు స్థానిక రెసిడెన్సీ సర్టిఫికేట్ జారీ విషయంలో సస్పెన్షన్కు గురైనట్లు తెలుస్తోంది. మధ్యవర్తుల ప్రమేయంతో జిపివోల ద్వారా నిత్యం రూ. వేలల్లో డబ్బులు ఈ మండలంలో చేతులు మారుతున్నట్లు సమాచారం. జిపివోల పైనే ముఖ్యఅధికారి ఓత్తిడి వల్లే అక్రమార్జనకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లాలో పని తీరులో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గుర్తించిన తహసీల్దార్లపై జిల్లా యంత్రాంగం వరుసగా చర్యలు తీసుకోవడం అభినందనీయమంటున్న ప్రజలు అలాగే అవినీతిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారనే కారణంతో మెట్పల్లి తహసీల్దార్ నీతను సస్పెండ్ చేశారు. మరో తహ సిల్దార్ కు చార్జి మెమో జారీ కాగా, ఇంకొక తహసీల్దార్ ఇంక్రిమెంట్లో కోత విధించినట్లు సమాచారం. రీసర్వేలో సంబంధించిన సర్వేయర్లు ప్రజల వద్ద మామూళ్లు గుంజుతున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. పనులు జరగాలంటే లంచాలు ఇవ్వాల్సిందేనా ? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**జిల్లాలో మరికొందరిపై నిఘా.....**

జిల్లాలో మరికొందరు రెవెన్యూ అధికారులు, సిబ్బందిపై ఏసిబి నిఘా పెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. తమ పనుల అమలుకు బలవంతంగా డబ్బులు ఇచ్చుకున్న బాధితులు ఏఏ పనుల్లో తమ నుంచి లంచాలు వసూలు చేశారో అన్ని వివరాలు సదరు ఫైళ్లతో సహా ఏసిబికి ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తుండగా, రెవెన్యూ సంబంధిత పనులు, రేషన్ బియ్యం, ఇసుక, మట్టి అక్రమ రవాణా విషయాల్లో అవినీతికి పాల్పడుతున్న రెవెన్యూ అధికారులపై ఏసిబి నిఘా పెట్టినట్లు ప్రచారం జరుగుతుంది.

**లంచమడిగితే ఫిర్యాదు చేయండి...**

గట్ల మహేందర్ రెడ్డి, ఏసిబి డిఎస్పీ, కరీంనగర్ రేంజ్...ప్రభుత్వ శాఖల్లో పని చేసే అధికారులు, సిబ్బంది ప్రజలను లంచమడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలి. ఎవరైనా లంచమడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్కు గానీ, ఏసిబి వాట్సాప్ హెల్ప్ లైన్ 9440446106 నంబర్ కు గానీ ఫిర్యాదు చేయాలి.

## మున్సిపల్ సిబ్బందికి అండగా ఎమ్మెల్యే సంజయ్

**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 02 :** కోరుట్ల మున్సిపల్ కార్యాల యంలో పనిచేస్తున్న సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని, జీవో నంబర్ 1181ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ధర్నాకు కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ బుధవారం సంఘీభావం తెలిపారు. ధర్నా చేస్తున్న మున్సిపల్ సిబ్బందిని ఎమ్మెల్యే సంజయ్ కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మున్సిపల్ సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వంతో మాట్లాడుతానని పేర్కొన్నారు.ఎమ్మెల్యే సంజయ్ తమ ధర్నాకు సంఘీభావం తెలిపి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంపై మున్సిపల్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా పాలన కాదు ప్రజా వంచన పాలన




**మొదటి పేజీ తరువాయి...** బీమా, రైతు భరోసా, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలను కాంగ్రెస్ నిర్వీర్యం చేసిందని, బెల్ట్ షాపులు పెంచి ఎక్సైజ్ ఆదాయాన్ని 18 వేల కోట్ల నుండి 36 వేల కోట్లకు పెంచారని ఆరోపించారు.మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4000 పెన్షన్, ఆటో కార్మికులకు నెలకు రూ.1000, రైతు కూలీలకు రూ.12 వేలు, రాజీవ్ యువ వికాసం, ఫీజు రీయింబర్స్ మెంట్, బీసీ సబ్ ప్లాన్ నిధులు ఏవీ ఇవ్వలేదన్నారు. ఉద్యమాల గడ్డ జగిత్యాల నుండే రేవంత్ పతనం ప్రారంభమవుతుందని, కేసీఆర్ రావాలి – రేవంత్ పోవాలి అనే నినాదంతో పోరాడుతామన్నారు.జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కేసీఆర్ కిట్ లాంటి పథకాలను కాంగ్రెస్ పేరు మార్చి అయినా కొనసాగించాలని అన్నారు.అనంతరం దావ వసంత సురేష్ మాట్లాడుతూ 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు దాటినా అమలు చేయలేదని, కళ్యాణ లక్ష్మీకి తులం బంగారం, విద్యా భరోసా కింద రూ.5 లక్షలు ఇవ్వలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ విద్యార్థికి చెస్ ర్యాపిడ్ ఫార్మాట్‌లో

## అంతర్జాతీయ ఫిడే రేటింగ్

**మొదటి పేజీ తరువాయి....** అవగాహన పెంపొందించుకొని ముందుకు సాగాలని చెప్పారు. చెస్ క్రీడ ద్వారా విద్యార్థులు జ్ఞాపక శక్తితో పాటు చక్కటి ఆలోచన విధానంపై పట్టు సాధించిన వారవుతారని గుర్తు చేశారు. క్రీడల యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే వివిధ క్రీడల లో శిక్షణ ఇప్పిస్తూ పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను వివిధ స్థాయిలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వారు చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో పాఠశాలకు చెందినటువంటి కే.స్నితిక్ రెడ్డి, 3వ తరగతి, హైదరాబాద్ లో నిర్వహించినటువంటి అండర్ 13 జూనియర్ చెస్ ఛాంపియన్షిప్‌లో తన మొట్టమొదటి అంతర్జాతీయ ఫిడే రేటింగ్ సాధించడం చాలా గొప్ప విషయమని విజేతను ప్రశంసిస్తూ ఉ పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలి పారు.

### అవినీతి, మోసపూరిత

## కాంగ్రెస్ ప్రభుత్వంపై సమరభేరి

**ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ కోరుట్లలో బీఆర్ఎస్ భారీ ధర్నా**

**420 అడుగుల హామీల ఫ్లెక్సీతో రోడ్ ప్రదర్శన**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ , 02 :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ఎన్నికల హామీలను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు ప్రతీకగా 420 అడు గుల భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి, కోరుట్ల బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్ ప్రదర్శన నిర్వహించారు. భారీ ఫ్లెక్సీలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రదర్శిస్తూ,ాటిలో ఎన్ని అమలయ్యాయి, ఇంకా ఎన్ని హామీలు నెరవేరాల్సి ఉందనే విషయాలను ప్రజలకు తెలియజేశారు. భారీ ఫ్లెక్సీతో చేపట్టిన ఈ ప్రదర్శన స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంతకాలం గడిచినా ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఎమ్మెల్యే సంజయ్ ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపిస్తూ, ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే ఈ పోరాటం చేపట్టామని తెలిపారు. ప్రతి హామీని నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ధర్నా అనంతరం నిర్వహించిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీ రోడ్ ప్రదర్శనలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జువ్వాడి భవన్‌లో వైఎస్సార్ వర్ధంతి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్, 02 :** జువ్వాడి భవన్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డితో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తు చేసుకున్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేతను కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని లోటని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రలో రైతులు, పేదల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఆయన నిజాయితీతో కృషి చేశారని కొనియాడారు. వైఎస్సార్ హయాంలో ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, 108 అంబులెన్స్ సేవలు, రెండు రూపాయలకే కిలో బియ్యం, ట్రిపుల్ ఐటీల ఏర్పాటు వంటి అనేక సంక్షేమ, ప్రజా ప్రయోజన కార్యక్రమాలు అమలయ్యాయని పేర్కొన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావడంలో ఆరోగ్యశ్రీ కీలక పాత్ర పోషించిందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఉన్నత విద్యను అందుకునే అవకాశం కల్పించారని తెలిపారు. దేశానికి వ్యవసాయమే వెన్నెముకగా భావించిన వైఎస్సార్ సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ జలయజ్ఞం కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. రైతుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. 2004 మేలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించి ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని జువ్వాడి కృష్ణారావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, జగిత్యాల జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎంఎ నయీమ్, కౌన్సిలర్ తోట గంగాధర్, కోఆప్షన్ సభ్యులు బొద్దూరి సతీష్ కుమార్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఆర్. భూమయ్య, ఎలిశెట్టి భూమారెడ్డి, రిజ్వాన్ పాషా, ఎంబేరి నారాయణ, చిట్‌మెల్లి రంజిత్, గుప్తా శేఖర్ రెడ్డి, నజ్జు, లింబాద్రి, ఓలెపు రాజేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు,పేదల పెన్నిధి వైయస్సార్‌కు ఘన నివాళి



**చురకలు విలేఖరి,మల్యాల సెప్టెంబర్ 2 :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో సోనియా గాంధీ గుడి ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ వైయస్సార్ ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్మెంట్, 108, 104, ఇందిరమ్మ ఇండ్లు, జలయజ్ఞం వంటి పథకాలు వైయస్సార్ ను ప్రజల గుండెల్లో దేవుడిలా చిరస్థాయిగా ఉంచాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు శనిగరపు తిరుపతి, సీనియర్ నాయకులు దొంగ ఆనందరెడ్డి, పాక్స్ చైర్ పర్సన్ లు నేరెళ్ల సతీష్ రెడ్డి, కొల్లూరి గంగాధర్, ఉపసర్పంచ్లు కటకం వినయ్, లక్ష్మణ్ చారి, బక్కి శెట్టి శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్ సాగర్, నాయకులు నరసింహ రెడ్డి, బండి రవి గౌడ్, బి.వి.రమణ, దూస వెంకన్న, చంద్రయ్య, గుర్రం వెంకన్న, వీరభత్తిని ప్రసాద్, ప్రకాష్, గంగారెడ్డి, మురళి, తాళ్ల హరినాథ్, యూత్ నాయకులు నాగులపేట సంజీవ్, బత్తిని మనోజ్, క్రాంతి, కిషన్ రెడ్డి, తడుక హనుమంత్, కోరేపు వెంకటేష్, సిద్ధంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని ఎర్రాపూర్ గ్రామంలో ఎల్1 ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కొత్తగా ఎంపిక చేయనున్న లబ్ధిదారుల జాబితాకు సంబంధించిన సర్వేను మండల పంచాయతీ అధికారి ఏవీ రామకృష్ణ బుధవారం పరిశీలించారు.గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి,అర్హులైన లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, ఉపసర్పంచ్ వసంత్‌రావు, గ్రామ నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు జలసిరి

**-వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేందుకు చర్యలు**
**-ఉపాధి హామీ పనులతో నీటి వనరుల అభివృద్ధికి పెద్దపీట**
**- జిల్లాలో 512 ఫామ్ పాండ్స్ నిర్మాణం**
**- జగిత్యాల జిల్లా డీఆర్‌డీఓ పీడీ రఘువరన్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (02) :** ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని జగిత్యాల జిల్లా డీఆర్‌డీఓ పీడీ రఘువరన్ తెలిపారు. బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం ఎర్దండి గ్రామంలో ఫామ్ పాండ్స్ నిర్మాణ పనులు చేపడుతుండగా పీడీ రఘువరన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ జలసిరి కార్యక్ర మం ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యతను మెరుగు పరిచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.వర్షపు నీరు వృథాగా వెళ్లకుండా గ్రామాల్లోనే నిల్వ ఉండేలా ఫామ్ పాండ్స్ నిర్మాణాలను చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో 512 ఫామ్ పాండ్స్ నిర్మాణ పనులు చేపడుతుండగా, ఇప్పటికే 150 పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. ఫామ్ పాండ్స్ ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.జలసిరి కార్యక్రమం కింద నీటి సంరక్షణకు అవసరమైన పనులను గుర్తించి వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని సమర్థంగా వినియోగించుకునేలా గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. నీటి వనరులను అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్‌లో వర్షాభావ పరిస్థితులను కొంతమేర ఎదుర్కొనే అవకాశం ఉంటుందన్నారు.జలసిరి, నీటి సంరక్షణ పనులను ఉపాధి హామీ పథకంతో అనుసంధానంచేసి గ్రామాల్లో పెద్దఎత్తున పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి నెలా ఉపాధి పనులు కొనసాగాలని, ప్రభుత్వం ఆదేశాల మేరకు రోజుకు కనీసం 60 మంది కూలీలకు పని కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళా సంఘాల ఆధ్వర్యంలో 80శాతం పాఠశాల యూనిఫాంలను కుట్టించి అందించినట్లు పీడీ రఘువరన్ తెలిపారు. మహిళా సంఘాలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుటున్నామన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో గణేష్,సర్పంచ్ కల్లెడ గంగాధర్,ఏపీవో కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి నిరోషా, టీఏ వినోద్,సిబ్బంది,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**-సర్వే పనితీరును పరిశీలన,సూచనలు**
**-మెట్‌పల్లి ఆర్డీఓ నరసింహారావు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని కోజన్‌కొత్తూర్ గ్రామంలో కొనసాగుతున్న భూరీ సర్వే పనితీరును బుధవారం మెట్‌పల్లి ఆర్డీఓ నరసింహా రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో సర్వే సిబ్బంది చేపడుతున్న భూముల కొలతలు,హద్దుల నిర్ధారణ, భూ వివరాల నమోదు పరిశీలించారు. ఆర్డీఓ మాట్లాడుతూ భూ రీ సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డుల్లో ఉన్న వివరాలతో సరిపోల్చిన అనంతరం నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు సంబంధించిన భూముల హద్దులు,విస్తీర్ణం తదితర వివరాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.రైతులకు సర్వే ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. సర్వే సమయంలో రైతుల సమక్షంలోనే భూముల హద్దులను పరిశీలించి, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భూ రీ సర్వే ద్వారా భూములకు



సంబంధించిన రికార్డులు మరింత స్పష్టత పొందడంతో పాటు, భూ వివాదాలకు పరిష్కారం లభించే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సర్వే పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరప్రసాద్, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాటు

**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 2 :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థపాకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఇంచార్జ్ రేణిగుంట సాగర్ మాదిగ నూతన మండల కమిటీలను ఏర్పాటు చేసి వారికి నియామక పత్రాలు చేశారు. ఎమ్మార్పీఎస్ ధర్మపురి మండల అధ్యక్షునిగా పెద్ద నక్కలపేట గ్రామానికి చెందిన చెందోలి శ్రీనివాస్, మాదిగ మహిళ మండలి సమక్య మండల అధ్యక్షురాలిగా జిల్లపెల్లి పద్మ ని,మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడిగా బొల్లె విష్ణు వర్ధన్ ని,ఎమ్మార్పీఎస్ ధర్మపురి పట్టణ అధ్యక్షులుగా బత్తినీ నరేష్,మాదిగ మహిళ మండలి సమక్య పట్టణ అధ్యక్షురాలిగా ముత్తినేని రుక్మిణి ని,పట్టణ అధ్యక్షునిగా బత్తిని లక్ష్మీరాజంని,ఎంఆర్పీ ఎస్ మండల ఉపాధ్యక్షులు గా మామిడిపల్లి జితేందర్,గోడిసెల అంజి,ప్రధాన కార్యదర్శి గా అవునూరి మల్లేష్,ప్రధాన కార్యదర్శి గా మండల మహిళా అధికార ప్రతినిధులు గా బరిగేల



బాలమ్మ ,టౌన్ మండల మహిళా అధికార ప్రతినిధి గా చెందోలి జమున,ప్రధాన కార్యదర్శి చిలుముల విజయ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చెందోలి శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, మాదిగల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి మరింత బలోపేతం చేస్తానని, అట్టడుగు వర్గాల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.నా పైన నమ్మకంతో మరోసారి అధ్యక్షునిగా ఎన్నుకున్న నాతోటి కుల బంధువులకు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి గ్రామ శాఖ అధ్యక్షులకు మరియు ఎంఆర్పిఎస్ మండల నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల ఇంచార్జ్ రాయిళ్ళ రవికుమార్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ జిల్లా నాయకులు దూమల బంగారం మాదిగ, భోనగిరి కిషన్ మాదిగ, అరికిల్ల సతీష్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పారపెల్లి రాజమల్లయ్య, ఎమ్మార్పీ ఎస్ మండల సీనియర్ నాయకులు జిల్లపెల్లి లింగన్న,బరిగేల ప్రసాద్,జిల్లపెల్లి గంగన్న,మారంపెల్లి గంగన్న ,మోతె సత్తయ్య వివిధ గ్రామాల అధ్యక్షులు,అధికార ప్రతినిధులు, ఉపాధ్యక్షులు అయిన బరిగేల సాగర్, చెందోలి కిషన్, గోడిసెల విజయ్,సుద్దాల తిరుపతి,మామిడిపల్లి సుదర్శన్ అవునూరి తిరుపతి,దాసరి ప్రశాంత్, ఆరేపల్లి తిరుపతి,జిల్లపెల్లి నర్సయ్య, అట్కాపురం పోచయ్య,చెందోలి పోచయ్య, అవునూరి లక్ష్మీ, సుంకే లక్ష్మీ,బెక్కం శారద,మారంపెల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం విధించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 2 :** 16 ఏళ్లలోపు పిల్లలకు సామాజిక మాధ్యమాలపై నిషేధం విధిస్తూ శాసనసభలో చట్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ సెప్టెంబర్ 8న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు. జగిత్యాలలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల నల్గొండ ఘటనల వంటివి స్మార్ట్ ఫోన్ వ్యసనం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ఫోన్ వాడకంతో పిల్లలు మద్యం, సిగరెట్, గంజాయి, డ్రగ్స్ కు బానిసలవడం, ఆన్ లైన్ బెట్టింగ్, సైబర్ వేధింపులు, నిద్రలేమి, ఏకాగ్రత లోపం, హింసాత్మక ఆలోచనలకు గురవుతున్నారన్నారు. పిల్లల చేతికి ఫోన్ ఇచ్చి వదిలేయకుండా తల్లిదండ్రులు స్క్రీన్ టైంపై పర్యవేక్షణ ఉంచాలని, ఉపాధ్యాయులు తరగతుల్లో మొబైల్ నియంత్రించాలని, హానికర యాప్ లపై ప్రభుత్వం కఠిన చట్టాలు తేవాలని కోరారు. కర్ణాటక, ఏపీలో తీసుకున్న చర్యలను ఆదర్శంగా తీసుకుని తెలంగాణలో కూడా చట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రౌండ్ టేబుల్ కు తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు, మేధావులు, న్యాయవాదులు, బాలల హక్కుల నేతలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## పొలంబడితో రైతులకు సాగు పద్ధతులపై అవగాహన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 2 :** వ్యవసాయ సాంకేతిక యాజమాన్యం సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కెసిఆర్ తండా గ్రామంలో పొలంబడి(ఫార్మ్ స్కూల్) కార్యక్రమాన్ని మండల వ్యవసాయధికారి దీపికా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దీపిక రైతులకు వ్యవసాయంలో అవలంబించాల్సిన అధునాతన పద్ధతులు, వాటి ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ,వరి పంట పొలాలను సందర్శించి, ప్రస్తుత దశలో వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంట యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. అనంతరం రైతులకు ఐపీఎం కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ భూమారెడ్డి,సర్పంచ్,గూగులవత్ మంజుల, ఉపసర్పంచ్, మదన్ లాల్, ఏఈఓ నరేష్,రైతులు పాల్గొన్నారు.

## ఈతబాయి సంపుటికి రాష్ట్ర స్థాయి కాళోజి పురస్కారం



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 2 :** కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం, జగిత్యాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9 బుధవారం ప్రజాకవి స్వర్గీయ కాళోజి నారాయణ రావు జయంతి మరియు తెలంగాణ భాష దినోత్సవం పురస్కరించుకుని జగిత్యాల జిల్లా తక్కలపెల్లి కు చెందిన ఈతబాయి సంపుటి కవి, రచయిత, ఉపాధ్యాయులు డా. ముత్యంపేట గంగాధర్ కు రాష్ట్రస్థాయి కాళోజి పురస్కార ప్రదానం చేయనున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటి రాజు తెలిపారు. సెప్టెంబర్ 9 బుధవారం సాయంత్రం 5 గంటల నుండి స్థానిక పెన్షనర్ భవన్ జగిత్యాల లో జరిగే కాళోజి జయంతి వేడుకలలో ప్రముఖుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. స్థానిక పెన్షనర్ భవన్, తహసిల్ చౌరస్తా, జగిత్యాలలో నిర్వ వాస్తున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటి రాజు, నిర్వహకులు అయిత అనిత, మద్దెల సరోజ, లక్కరాజు శ్రీలక్ష్మి, పత్తిపాటి రూపల, ఉజగిరి జమున, కటుకం కవిత తెలిపారు. కళా సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### -జగిత్యాల జిల్లా డీఆర్‌డీవో రఘువరన్



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 02 :** ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాల ను అధిగమిస్తూ పర్యావర ణహిత ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్స హించాల్సిన అవసరం ఉందని జగిత్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఐకేపీ పాత భవనంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తామరాకు ప్లేట్లు, పేపర్ గ్లాసుల తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌కు రూ. 1.10 లక్షలతో యంత్రాలను కొనుగోలు చేయగా, మరో రూ. 40 వేలతో ముడి సరుకును సమకూర్చారు. మొత్తం రూ. 1.50 లక్షల వ్యయంతో యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో రఘువరన్ యంత్రాలను ప్రారంభించి, తొలి ఉత్పత్తుల తయారీని పరిశీలించారు. తామరాకు ప్లేట్లు, పేపర్ గ్లాసుల తయారీ ద్వారా మహిళలకు స్థానికంగానే ఉపాధి లభించడంతో పాటు కుటుంబ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగం వల్ల పర్యావరణం తో పాటు ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు ఉంటాయని, వాటికి ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత తామరాకు ప్లేట్లను వినియోగించాలని మహిళలకు సూచించారు. మహిళా సంఘాలు కేవలం పొదుపు కార్యక్ర మాలకే పరిమితం కాకుండా వివిధ రకాల ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆర్థికంగా స్వావలంబన సాధించాలని రఘువరన్ ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉపాధి, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అధికారులు సహకరి స్తారన్నారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, ఎంఈఓ బండారి మధు తో కలిసి విద్యార్థులకు పాఠశాల యూనిఫాంలను పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఐకేపీ కార్యాలయం ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సునీత, ఎంపీడీవో సిహెచ్ గణేష్, తహసీల్దార్ వరప్రసాద్, ఎస్ఐ నవీన్,ఎంఈఓ మధు,ఎంపీవో రామకృష్ణ రాజు,ఏపీవో కోమురయ్య, ఏపీఎం శంకర్,సర్పంచులు ఉపసర్పంచులు పోనుకంటి వెంకటీ,బండి రాజేష్, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## యమునికి భరణీ నక్షత్ర విశేష పూజలు





**రామ కిష్టయ్య సంగన భట్ల...** ధర్మపురి క్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో బుధ వారం భరణీ నక్షత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడి యమ ధర్మరాజు మందిరం, విశేష ప్రాధాన్యతను సంతరించు కుంది. భారతావని లోనే అరుదుగా, అపు రూపంగా, క్షేత్రంలో వెలసిన "యమ ధర్మరాజును దర్శిస్తే", "యమపురి" ఉండబోదని ప్రతీతి. ధర్మపురిలో దక్షిణ వాహినిగా ఉన్న గౌతమి యందు దక్షిణాభిముఖులై, స్నానాలు ఆచరిస్తే నరసింహుని దర్శిస్తే, నరక బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. యమ ధర్మరాజును దర్శించే భక్తుల సంఖ్య, నానాటికీ అధికమ వుతున్నది. ఇటీవల సంభవి స్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అధర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్య సూక్తం" ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే భరణి నక్షత్రం, చతుర్దశి తదితర ప్రత్యేక దినాల సంధర్భంగా, అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్తం, జ్వర హర స్తోత్ర పఠనాలు, రోగ నివారణ సూక్తాలు పూజలు, యమాష్ట కాది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బుధ వారం యమ ధర్మరాజుకు విశేష అర్చనలు, పూజాదులు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి, ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్న హరిహర క్షేత్రమైన ధర్మపురిలోని, సమస్త భారతావని లోనే అపురూపంగా వెలసిన, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో భరణీ నక్షత్రంతో కూడిన సందర్భంగా మహా సంకల్ప యుక్త అభిషేకం, ఆయుష్య సూక్తం, యమసూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్త పఠనాది ప్రత్యేక పూజాది కాలను, అనంతరం జ్వరహర స్తోత్రము రోగ నివారణ సూక్తములచే పంచామృత అభిషేక యమాష్టక పఠనం, హారతి మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణాది ప్రత్యేక కార్యక్రమాలను దేవస్థానం పక్షాన నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ అల్వాల శ్రీనివాస్, వేదపండితులు ఓంకార శర్మ , సీనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి, అర్చకులు నేరెళ్ల సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్ , అభిషేకం పురోహితులు బొజ్జా సంతోష్ కుమార్ , రాజగోపాల్ సిబ్బంది అర్చకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పద్యాల పోటీకి ఎంపిక



**చురకలు విలేకరి, గొల్లపల్లి, సెప్టెంబర్ 2 :** ఈనెల 9న తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని, తెలంగాణ తెలుగు ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో జరిగినటువంటి, పద్యాల పోటీలలో, మోడల్ స్కూల్ గొల్లపల్లిలో 7వ తరగతి చదువుతున్న మొకిలి గౌతమ్ జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. పోతన, నన్నయ లాంటి గొప్ప కవులు రాసిన పద్యాలను అవలీలగా చదవడమే కాకుండా, జడ్జెస్ ఇచ్చిన పది పద్యాలను అనర్గళంగా రాగయుక్తంగా పాడినందుకు, జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుంకరి రవి విద్యార్థిని అభినందిస్తూ, పాఠశాలలో విద్యతో పాటు, నో బ్యాగ్ డే స్పెషల్ ఆక్టివిటీస్, సాంస్కృతి కార్యక్రమాలు, తెలుగు భాషను పెంపొందించే ప్రత్యేక కార్యక్రమాలు చేయడం వల్ల, విద్యార్థులలో సృజనాత్మకత పెరిగి, ఆలోచన విధానం పెంపొంది, జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో విద్యార్థులు సెలెక్ట్ అవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి




**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 02 :** నిర్మల్ జిల్లా ఎస్పీ. జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ ఓర్పుగా విని,ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.ఫిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి,ఆయా సమస్యల పై చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితు లకు న్యాయం అందేలా చూడాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా,ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి పరిష్క రించాలని అధికారులకు సూచించారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి వచ్చిన కొన్ని కుటుంబ వివాదాలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు.పరస్పర అవగాహన కల్పిస్తూ కుటుంబ సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకున్నారు. భైంసాలోనే కౌన్సిలింగ్ సదుపాయం కల్పించడంపై బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమాల్లో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎస్పీ సమీక్షించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించి,బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు గ్రీవెన్స్ డే కార్యక్రమం ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని ఎస్పీ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# వైయస్ సేవలు మరువలేనివి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 02 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పదిహేడో వర్ధంతి వేడుకలు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూడిద రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్.కె. సాబేరాబేగం మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దార్శనికుడని కొనియాడారు. ఆయన ముఖ్యమంత్రిగా అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేశారని పేర్కొన్నారు.రైతన్నలకు బాసటగా నిలిచిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన ఆయనను అపర భగీరథుడిగా ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలిచిపోయారని సాబేరాబేగం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, సర్పంచులు కల్లూరు బాపురెడ్డి, మామిళ్ల కిషన్, నాగేల్లి వెంకటరెడ్డి, చిర్రం నాగరాజు, జిల్లా నాయకులు ఎస్.కె. సాహెబ్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, వంగ గిరిధర్ రెడ్డి, చెన్ని బాబు, గంట బుచ్చగౌడ్, వెంకటేష్ మూర్తి, అనవేని రవి, లక్ష్మారెడ్డి, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి మల్లేశం, మేడిపల్లి దేవానందం, నంది కిషన్, బండారి బాల్ రెడ్డి, తేజ శ్రీనివాస్, గుర్రాల రాజిరెడ్డి, రఫీక్, గంట అంజయ్య, రాజ్ కుమార్, చంద్రారెడ్డి, అలియాస్, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీపాల్ రెడ్డి, భాస్కర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత
# పుట్టినరోజు వేడుకలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 02 :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం అలుగునూరు చౌరస్తాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పైస మోజెస్ మరియు సిరిసిల్ల రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా శివారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చల్లా శివారెడ్డి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ సుఖసంతోషాలతో ఉండాలని జనసేన నాయకులు మరియు కార్యకర్తలు ఆకాంక్షించారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన రాజకీయంగా మరింత ఎదుగుతుందని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌కు జనసేన నాయకులు మరియు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ నాయకులు సిరిసిల్ల రాము, కొండ సంతోష్, దయ్యాల నాగరాజు, బండి ప్రవీణ్, ప్రేమ్ కుమార్, సిద్దు, జశ్వంత్, కిరణ్, రఘు, మేక మహేష్, కన్నం భూమేష్, బొల్లిరాజు కుమార్, అందే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గేను కలిసిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి



**చురకలు విలేఖరి,కరీంనగర్, సెప్టెంబర్, 02 :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి ఢిల్లీలోని ఏఐసిసి ప్రధాన కార్యాలయంలో ఎఐసిసి అధ్యక్షులు & ప్రతిపక్ష నేత – రాజ్యసభ గౌరవనీయులు మల్లికార్జున ఖార్గే ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పటిష్టానికి చేపడుతున్నటువంటి పలు కార్యక్రమాలు చాలా అభినందనీయమని మరియు కార్యకర్తల్లో జోష్ నింపుతున్నదని వారు చెప్పారు.కరీంనగర్ జిల్లాలో పార్టీ ఆదేశానుసారంగా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను వారు వివరించారు.

## వైఎస్సార్ సేవలు అమూల్యం : బొజ్జ భాను



**చురకలు ప్రతినిధి, హనుమకొండ సెప్టెంబర్ 02 :** దివంగత నాయకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ Y.S. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్సార్ అందించిన సేవలు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని కొనియాడారు.పేద ప్రజల సంక్షేమం,సంక్షేమ పథకాల అమలులో ఆయన దిశానిర్దేశం ఎప్పటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొజ్జ భాను, జనరల్ సెక్రటరీ విష్ణుదాస్ వంశీచందర్ రావులతో పాటు జిల్లా ప్రధాన నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌తో ఉన్న జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

## అర్బన్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 02 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి గ్రామంలో నూతన అర్బన్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ సబేర బేగంగౌస్ బుధవారం ప్రారంభిఃచారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూడిది రాజేందర్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సర్పంచుల పోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ఎఎంసి ఉపాద్యక్షులు గుండాడి రాంరెడ్డి ఉపసర్పంచ్ మందాటి బాబు పాలకవర్గ సభ్యులు అక్కపల్లి గ్రామశాఖ అధ్యక్షులు జంగ భూమి రెడ్డి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.మా అక్కపల్లి పాలకవర్గం అడిగిన వెంటనే విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ను సాంక్షన్ చేసిన ఎన్పీడీసీఎల్ సంస్థ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్మెన్ లక్ష్మీరాజం విద్యుత్ ఇన్స్పెక్టర్ రమేష్ అక్కపల్లి హెల్పర్ పోశయ్య పాల్గొన్నారు.

## విజయవంతమైన చికిత్సలకు నిలయం పెద్దపల్లి జిల్లా ఆస్పత్రి

**-పెద్దపల్లి జిల్లాలో విజయవంతంగా మోకాలి సంపూర్ణ మార్పిడి**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 2 :** పెద్దపల్లి జిల్లాకు చెందిన 67 సంవత్సరాల వయస్సు గల మహిళ గత ఒక సంవత్సరం కాలంగా కుడి మోకాలికి సంబంధించిన గ్రేడ్ 4.ఓస్ స్ట యు ఆర్థెటిస్ సమస్యతో తీవ్రంగా బాధపడుతున్నారు. ఆమెకు రక్తపోటు మధుమేహం తో పాటు ఇతర అనారోగ్య సమస్యలు కూడా ఉన్నప్పటికీ, అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి మొట్టమొదటి సారిగా జిల్లాలో బుధవారం అత్యంత క్లిష్టమైన కుడి మోకాలి సంపూర్ణ మార్పిడి శస్త్రచికిత్స ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ క్లిష్టమైన శస్త్ర చికిత్సలో పాల్గొన్న వైద్య బృందం ఆర్థోపెడిషియన్లు డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ మేఘన, డాక్టర్ వినయ్ కుమార్ మరియు అనేస్తేషియా డాక్టర్లు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రామం.ఇట్టి వైద్య బృందాన్ని, నర్సింగ్ సిబ్బందిని, ఓటీ సిబ్బందిని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ అభినందించడం జరిగింది. మరియు లాప్రోస్కోపీ, యూరాలజీ, లేజర్ చికిత్సలు, ఫిస్టులా వంటి ఎన్నో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జిల్లాఆసుపత్రి పెద్దపల్లిలో జరుగుచున్నవి.వీటి సేవలను పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పూరీ జగన్నాథ్ యాత్రకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 02 :** నిర్మల్ డిపో నుంచి పూరీ జగన్నాథ్ యాత్రకు ప్రత్యేక బస్సు సర్వీసును డిపో మేనేజర్ ప్రారంభించారు. నిర్మల్ నుంచి బయలుదేరిన ఈ ప్రత్యేక బస్సు అన్నవరం, సింహాచలం, కోణార్క్ మీదుగా పూరీ జగన్నాథ్ చేరుకోనుంది. అనంతరం పూరీ జగన్నాథ్ దర్శనం పూర్తి చేసుకున్న యాత్రికులు అరకొండ, శ్రీకూర్మం, విశాఖపట్నం, ద్వారకా తిరుమల తదితర పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ తిరిగి ఈ నెల 7వ తేదీన నిర్మల్ చేరుకోనున్నట్లు తెలిపారు. యాత్రికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పుణ్యక్షేత్రాల సందర్శనకు ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు డిపో అధికారులు తెలిపారు. పుణ్యక్షేత్రాల యాత్ర కోసం ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక బస్సులకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు. యాత్రికుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ భవిష్యత్తులో మరిన్ని పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూరీ జగన్నాథ్‌తో పాటు ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఒకే యాత్రలో దర్శించుకునే అవకాశం కల్పించడం పట్ల యాత్రికులు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్.టి.సి. అందిస్తున్న ప్రత్యేక పుణ్యక్షేత్రాల బస్సు సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

## గణేష్ ఉత్సవాలపై " బి సైబర్ వైస్ " అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 02 :** రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన “బి సైబర్ వైస్ – లార్డ్ గణేష టిచేస్ అస్” పోస్టర్‌ను నిర్మల్ జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఓటీపిలు, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. నకిలీ క్యూఆర్ కోడ్‌లు, ఫేక్ అకౌంట్లు, అనుమానాస్పద లింకులు, ఆన్‌లైన్ ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవాల సమయంలో ప్రజలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరే అవకాశం ఉన్నందున, అదే సమయంలో సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఓటీపి లు, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద యాప్‌లు, నకిలీ వెబ్‌సైట్లను ఉపయోగించవద్దని తెలిపారు. గణేష్ మండపాలు, విద్యాసంస్థలు, పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. “ఆలోచించి క్లిక్ చేయండి – సురక్షితంగా ఉండండి” అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతోందని ఎస్పీ తెలిపారు.

### కవితపై అసభ్యకర పోస్టులు పెట్టిన

# కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన టీఆర్ఎస్ నాయకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 02 :** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత కల్వకుంట్ల కవితను ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా అసభ్యకర,అవమానకర వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీస్ కానిస్టేబుల్ కె. అనిల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ టీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు.సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి మజీద్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా మజీద్‌తో పాటు మహిళా నాయకులు కదిరే రేణుక,ఆకారం పుష్పలత, మల్లవ్వ, యువ నాయకుడు జావిద్ మాట్లాడుతూ ..నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సోమ వారం నిర్వహించిన కవిత పాంచజన్య సంకల్ప సభ విజయవంతం కావడం, సభకు భారీగా ప్రజలు హాజరుకావడం కొంతమందికి జీర్ణించుకోవడం లేదని ఆరోపించారు.ఈ నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్ తదితర సామాజిక మాధ్యమాల్లో కవితను ఉద్దేశించి అభ్యంతరకర, అసభ్యకర వ్యాఖ్యలు ప్రచారం చేయడం హేయమైన చర్య అని వారు పేర్కొన్నారు. మహిళా నాయకురాలి గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కానిస్టేబుల్ అనిల్‌పై చట్టప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సంబంధిత సోషల్ మీడియా పోస్టులకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లు, యూఆర్ఎల్‌లు, ఖాతా వివరాలు,ఇతర ఎలక్ట్రానిక్ ఆధారాలను భద్రపరచాలని పోలీసులను కోరారు. అవసరమైతే సంబంధిత ఎలక్ట్రానిక్ పరికరాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించి వాస్తవాలను వెలికితీయాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడు పోలీస్ శాఖలో పనిచేస్తున్నందున శాఖాపరమైన విచారణ కూడా చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు, డీజీపీ స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కదిరే భాస్కర్ గౌడ్, మార్వాడి దేవరాజు, ఓర్సు అశోక్, శ్రీహరి, భూపతి, బద్రి, పరశు రాములు, కొర్రి రమేష్, రాజిరెడ్డి, వినోద్, భాష, సిద్ధూ, అందె పరుశరాములు, బాబు, రాము, సుశాంత్, అనిల్, సురేష్, చందు, కుర్ర సాయి, గౌరీగారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కూచిరాజుపల్లిలో కోతుల వీరంగం...

**-భయంతో వణుకుతున్న ప్రజలు**
**-కోతుల దాడిలో యువకుడికి తీవ్ర గాయాలు**
**-వారం రోజుల్లో పలువురిపై దాడులు**
**-మున్సిపల్, అటవీ శాఖ అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజల డిమాండ్**



**చురకలు ప్రతినిధి,మంథని, సెప్టెంబర్ 2 :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజుపల్లిలో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రంగా మారుతోంది. కోతుల భయంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే వణుకుతున్న పరిస్థితి నెలకొంది. బుధవారం అంబటి శ్రావణ్‌పై కోతులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గత వారం రోజులుగా వార్డులో పలువురిపై కోతులు దాడి చేసి గాయపరిచినట్లు స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా పనుల నిమిత్తం రహదారుల వెంట వెళ్లే ప్రజలను, చిన్నారులను కోతులు వెంబడిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల పరిసరాల్లోకి చొరబడుతూ నిత్యావసర వస్తువులను ఎత్తుకెళ్లడం, ప్రజలపై దాడులకు పాల్పడటం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని పేర్కొంటున్నారు.కోతుల సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు తగిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోతుల నివారణకు చర్యలు చేపడుతున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సమస్యకు పరిష్కారం కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు.కోతుల దాడుల కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టి కోతుల బెడదను నియంత్రించాలని, ప్రజలకు భద్రత కల్పించేలా శాశ్వత పరిష్కారం చూపాలని కూచిరాజుపల్లి వార్డు ప్రజలు కోరుతున్నారు.

# హక్కుల కోసం ఉద్యమ శంఖారావం

**-రెడ్డి కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలి**
**- రైతు బీమా కొనసాగించాలి**
**-15 ఎకరాల భూమిని వెంటనే తిరిగి అప్పగించాలి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 02 :** రెడ్డి సామాజిక వర్గం సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.సెప్టెంబర్8న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న ఒకరోజు నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు.ఎల్లారెడ్డిపేటమండల రెడ్డి సంఘం అధ్యక్షుడు కుంభాల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల సంఘ భవనంలో నిర్వహించనున్న నిరాహార దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ. 1,000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు అండగా నిలిచే రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని కోరారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రాజబహద్దూర్ వెంకటరామిరెడ్డి ట్రస్ట్ కోసం కేటాయించిన 15 ఎకరాల భూమిని ప్రస్తుత ప్రభుత్వం తిరిగి తీసుకోవడం అన్యాయమని అన్నారు. ఆ భూమిని వెంటనే తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అన్ని విభాగాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. రెడ్డి సామాజిక వర్గం హక్కులు, సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సెప్టెంబర్ 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్న ఒకరోజు నిరాహార దీక్షకు రెడ్డి సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం నాయకులు పారిపల్లి సంజీవరెడ్డి, వంగ శ్రీకాంత్‌రెడ్డి,గుర్రాల చంద్రమోహన్‌రెడ్డి, గోపూరి ప్రదీప్‌రెడ్డి,నేవూరి శ్రీనివాస్‌రెడ్డి, బాపురెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హత లేని వైద్యుడితో సేవలా..?

**-మెట్‌పల్లిలో ప్రైవేట్ ఆస్పత్రులపై ఆకస్మిక తనిఖీలు**
**-సూర్య హాస్పిటల్‌కు షోకాజ్ నోటీసు**
**-క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలకు హెచ్చరిక**






**చురకలు విలేకరి, మెట్‌పల్లి, సెప్టెంబర్ 2 :** ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డా. ముస్కు జైపాల్ రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సూర్య హాస్పిటల్‌లో అర్హత లేని వైద్యుడితో ఈఎన్‌టీ స్పెషలిస్టుగా వైద్య సేవలు అందిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యుల విద్యార్హతలు, మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ వివరాలు, ఆస్పత్రి నిర్వహణకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో గుర్తించిన అంశాల ఆధారంగా సూర్య హాస్పిటల్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా పూర్తి వివరణ సమర్పించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. యాజమాన్యం ఇచ్చే వివరణను పరిశీలించిన అనంతరం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని డా. జైపాల్ రెడ్డి తెలిపారు. అనంతరం పట్టణంలోని ఇతర ప్రైవేట్ ఆస్పత్రులను కూడా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఆస్పత్రుల్లో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు తప్పనిసరిగా నమోదిత, అర్హత కలిగిన వైద్యులతోనే ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ అనర్హులతో వైద్య సేవలు అందించినా, చట్ట విరుద్ధంగా ఆస్పత్రులను నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డా. ముస్కు జైపాల్ రెడ్డి వెంట మండల వైద్యాధికారి డా. అంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్ విద్యార్థుల బస్ సమస్యకు

# పరిష్కారం చూపిన ఎమ్మెల్యే : సంజయ్





**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 02 :** కల్లూరు మోడల్ స్కూల్ విద్యార్థుల బస్ సౌకర్యం సమస్యకు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తక్షణ పరిష్కారం చూపారు. రెండు రోజుల క్రితం బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ విద్యార్థులు ధర్నా నిర్వహించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంజయ్ వెంటనే స్పందించారు. ఈ మేరకు కోరుట్ల ఆర్టీసీ ఆర్ఎం, డీఎంలతో మాట్లాడి విద్యార్థుల కోసం అదనంగా ఒక బస్సును కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో బుధవారం నుంచి అదనపు బస్సు అందుబాటులోకి వచ్చింది. అదనంగా కేటాయించిన బస్సులో ఎమ్మెల్యే సంజయ్ స్వయంగా విద్యార్థులతో కలిసి కోరుట్ల నుంచి కల్లూరు మోడల్ స్కూల్ వరకు ప్రయాణించారు. విద్యార్థుల సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారికి కల్పించిన బస్ సౌకర్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించి అదనపు బస్సు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సంజయ్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు.

# కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి : జి.ఎంలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 2 :** కోల్ ఇండియా స్థాయి లో రాణించి సింగరేణి కీర్తి పతకాన్ని ఎగురవేయాలని రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్య నారాయణ అన్నారు. వర్క్ పిపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా 2026-27 వార్షిక క్రీడా పోటీలు బుధవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు చెస్, క్యారమ్ పోటీలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ ముఖ్య అతిథులు హాజరై ప్రారంభించి, వార్షిక క్రీడల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా క్రీడా నిర్వహణకు పెద్దపీట వేస్తూ ఎన్నో వసతులు కల్పిస్తుందని, క్రీడాకారులు ఉత్తమ నైపుణ్యంతో క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని కోల్ ఇండియా పోటీలలో సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు. అనంతరం అన్ని క్రీడల కెప్టెన్ లను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఐఈ డిజియం బి.టి. మురళీ కృష్ణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, ఏరియా క్వాలిటీ విభాగాధిపతి ఎండీ.ఆసిఫ్ యాసిన్, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, క్రీడల సమన్వయకర్త బుర్ల సదానందం, మహిళ రిప్రజెంటివ్ మమత, తో పాటు ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పద్య పఠనంతో తెలుగు వికాసం



**చురకలు విలేకరి,రాయికల్,సెప్టెంబర్ 2 :** తెలుగు భాష గొప్పదనం పద్య పఠనం తోనే తెలుస్తుందని మండలం విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. బుధవారం రాయికల్ మండల తెలుగుభాషాఫోరం ఆధ్వర్యంలో రాయికల్ బాయ్స్ హై స్కూల్లో ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థులు మండలస్థాయి పద్యపఠన పోటీ నిర్వహించారు. విద్యార్థుల్లో తెలుగు భాషా సౌందర్యాన్ని, ప్రాచీన పద్య సాహిత్య పరిమళాలను, నైతిక విలువలను పెంపొందించేందుకు 'పద్యపఠన పోటీ తోడ్పడుతుందని ఫోరం కన్వీనర్ చెరుకు మహేశ్వర శర్మ వివరించారు. రాయికల్ మండలస్థాయి పద్యపఠన పోటీలో సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం.పి.కృపాకర్ మైతాపూర్,ద్వితీయ స్థానం యస్.వైష్ణవి ఇటిక్యాల, జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం.షైనీ శ్రీ అయోధ్య, ద్వితీయ స్థానంబి.వినీలా శ్రీ భూపతిపూర్ గెలుపొందిన విజయతలకు ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలు గా తెలుగు సామెతలు జానపదాలు అందిస్తున్న కైరం రమణ, ఉపాధ్యాయులు వేల్పుల గంగారాజం,ఆర్పి పి.సృజన,తెలుగు ఉపాధ్యాయులు,బి.శ్రీలత,యస్.గంగారాజం, శైలజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సేవలు మరువలేనివి



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 2 :** దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని జగిత్యాల జిల్లా గ్రంధాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్ అన్నారు. బుధవారం వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ధర్మపురి పట్టణంలోని నంది చౌక్ వద్ద ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల దినేష్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల సంక్షేమంతో పాటు విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రజా నాయకుడని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను అమలు చేశారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించి అనేక కుటుంబాలకు భరోసా కల్పించారని పేర్కొన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజల జీవితాల్లో ఆయనను గుర్తుచేస్తున్నాయని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి వైఎస్సార్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోయాయని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగంగా వైద్య సేవలు అందించేందుకు 108 అంబులెన్స్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం ఎంతోమందికి ప్రాణదాయకంగా మారిందని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసిన వైఎస్సార్ ప్రజా నాయకత్వం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, సర్పంచుల పోరం అధ్యక్షులు కాసరపు బాల గౌడ్,కౌన్సిలర్ లు సంగి ఆనంద్, విజయ్ బాబు,నాయకులు కస్తూరి శ్రీనివాస్, సిపతి సత్యనారాయణ, జాజల రమేష్,రఫిక్, నల్ల శ్రీవారి, మహేందర్, పాల గణేష్,చుక్క భీం రాజ్,నరేష్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు అప్పం తిరుపతి, మండల యువజన నాయకులు, జిల్లా యువజన నాయకులు,ఎన్ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-100 రోజుల్లో అమలు చేస్తామన్నారు**
**-వెయ్యి రోజులు దాటినా హామీల జాడేది..?**
**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు విలేకరి,ధర్మపురి, సెప్టెంబర్ 2:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.బుధవారం ధర్మపురి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహం నుండి అంబెడ్కర్ చౌరస్తా వరకు అమలు కానీ హామి ల ఫ్లెక్సీ ని ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు. ధర్మపురి, బుగ్గరం,పెగడపెల్లి, గొల్లపల్లి, ఎండపల్లి,ధర్మారం మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**హామీల అమలు ఏది?...**

ఎన్నికల ముందు 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వెయ్యి రోజులు దాటుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని కొప్పుల ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతు భరోసా, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్, యువతకు ఉద్యోగాలు, యువ వికాసం వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.హామీలతో అధికారంలోకి వచ్చి మాట తప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పేదలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

**ప్రజలే బుద్ధి చెప్పాలి..**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన ఉద్యమాన్ని, రాష్ట్ర అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలు గుర్తుంచుకోవాలని ఈశ్వర్ అన్నారు. రైతులు, పేదలు, బడుగు, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందని పేర్కొన్నారు.ప్రజల గొంతుకగా, రైతుల పక్షాన, తెలంగాణ ఆత్మగౌరవం కోసం బీఆర్ఎస్ శ్రేణులు నిరంతరం పోరాడుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కొప్పుల అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని పోలీసు అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వ్యవహరిస్తున్నారని మా నాయకులను కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ వారికి సంబంధం లేని కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెడుతున్నారని అనవసర కేసులు పెడితే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత విడిచిపెట్టే లేదని హెచ్చరించారు మా ప్రభుత్వ హయాంలో నీలాంటి అధికారులను ఎంతోమందిని చూసామని మేము ఎన్నడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడేలా ప్రోత్సహించలేదన్నారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ అధ్యక్షుడు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అయ్యోరి రాజేష్ పట్టణ కన్వీనర్ బందారి రంజిత్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్యమ్మ, నాయకులు ఓద్నాల మల్లేశం,చిలివేరి శ్యామ్,సంగి శేఖర్ వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనపై... బిఆర్ఎస్ ధర్నాలు చేయడం సిగ్గుచేటు




**-ఫ్లెక్సీ తొలగించకపోతే బీఆర్ఎస్ మోసాలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తాం**
**-బిఆర్ఎస్ పై సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**

**చురకలు విలేకరి,కరీంనగర్, సెప్టెంబర్ 02 :** బిఆర్ఎస్ పార్టీ పదేళ్లు ప్రజలను మోసం చేసింది చాలక కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన పై ధర్నాలు చేయడమేంటని సుడా మాజీ ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.స్థానిక ముకరంపుర లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీకి ఇక భవిష్యత్తు కనిపించడంలేదని రోడ్డు మీదికొచ్చి ధర్నాలు చేస్తున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే గంగుల అధికారిక క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ పై ఫ్లెక్సీ ఏర్పాటు చేయడమేంటని దాన్ని వెంటనే తొలగించాలని ఇది మంచి పద్ధతి కాదని తొలగించకపోతే పదేళ్ల బీఆర్ఎస్ దోపిడీపై కూడళ్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.కేసీఆర్ కుటుంబ దోపిడీని కేసీఆర్ కూతురు కవిత ధృవీకరిస్తుందని ఆదోపిడి పైసలు ఇంకా లెక్కపెట్టుకుంటున్నారని స్వయంగా ఆమెనే చెబుతుందని ఏముఖం పెట్టుకుని ధర్నాలు చేస్తున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.మీ హయాంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఎందుకు ఇవ్వలేదో దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని ఎందుకు మోసం చేశారో ఇలా అనేక హామీలు ఇచ్చి ఎందుకు ఒక్కటైనా నెరవేర్చలేదో మొదట ప్రజలకు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కేటీ రామారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై హద్దులు దాటి మాట్లాడుతున్నాడని పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు కన్నెర్ర చేస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలలో పాల్గొంటున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తానే స్వయంగా లబ్ధిదారులకు వివిధ రకాల పథకాలు అందిస్తూ పథకాలు అమలు కావడంలేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఎన్ని డ్రామాలు చేసినా బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మరని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలోకుర్ర పోచయ్య,మామిడి సత్యనారాయణ రెడ్డి, లక్కీరెడ్డి కిరణ్ రెడ్డి,ముక్క భాస్కర్,భారీ, తోట అంజయ్య,షబానా, గుడిపాటి రమణ రెడ్డి,ఫజల్,ఖలీల్,హానీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వాహనాల నుంచి పెట్రోల్ చోరీ

**-83 లీటర్ల పెట్రోల్ అపహరణ.. ఇద్దరు ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లపై కేసు**

**చురకలు విలేఖరి,జగిత్యాల, సెప్టెంబర్, 02 :** జగిత్యాల మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనాల నుంచి పెట్రోల్ చోరీ చేస్తున్న ఇద్దరు ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లపై జగిత్యాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. విద్యానగర్‌కు చెందిన దోరనాల కిరణ్ మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు.మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనాల్లో కొంతకాలంగా పెట్రోల్ తగ్గుతున్నట్లు గుర్తించిన కిరణ్ నిఘా పెట్టారు.ఈ క్రమంలో బుధవారం విద్యానగర్ వాటర్ ట్యాంక్ సమీపంలో పార్క్ చేసిన మున్సిపల్ వాహనాల నుంచి పెట్రోల్ తీస్తున్న ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లు బొమ్మన అనిల్‌కుమార్, కట్కూరి నాగరాజులను పట్టుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.వారిని ప్రశ్నించగా గతంలో కూడా మున్సిపల్ వాహనాల నుంచి పెట్రోల్ చోరీచేసినట్లు అంగీకరించినట్లు




పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 83లీటర్ల పెట్రోల్ ,సుమారు రూ.10 వేల విలువైనది చోరీ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు ఎస్సై జి.మహేశ్ ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ విషయాన్ని జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ఎమ్మార్పీఎస్ తదుపరి లక్ష్యం

**-వర్గీకరణతో ఉద్యమం ఆగదు**
**-ప్రజా సంక్షేమం వైపు మా ప్రయాణం కొనసాగుతుంది**



**చురకలు ప్రతినిధి కోరుట్ల సెప్టెంబర్ 02 :** ఎస్సీ వర్గీకరణతో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగిపోదని ప్రజా సంక్షేమమే తదుపరి లక్ష్యంగా సమాజ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జగిత్యాల జిల్లా ఇన్‌చార్జ్ రేణికుంట్ల సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ అన్నారు. బుధవారం కోరుట్ల పట్టణం లోని వాసవి కళ్యాణ మండపంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కోరుట్ల మండల కమిటీల ఎన్నికల సమావేశం చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేణికుంట్ల సాగర్ మాదిగ, చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, మల్లాపూర్, కోరుట్ల మండలాల్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నూతన మండల గ్రామ కమిటీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కోరుట్ల మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ కమిటీలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. వర్గీకరణ సాధించినంత మాత్రాన ఉద్యమం ముగిసినట్లు కాదని అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగ సమాజానికే పరిమితం కాకుండా అన్ని అణగారిన వర్గాల హక్కులు సంక్షేమం కోసం సామాజిక, మానవతా పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. అందుకే ఇతర కుల సామాజిక ఉద్యమ సంఘాలకు కూడా ఎమ్మార్పీఎస్ ఆదర్శంగా నిలిచిందన్నారు. 32 ఏళ్లుగా ఎన్నో ఒడిదుడుకులు, కుట్రలు వెన్నుపోట్లు ఎదురైనప్పటికీ మాదిగ సమాజం అండతో ఉద్యమం ముందుకు సాగిందని వారు పేర్కొన్నారు. ఇకపై కూడా ప్రజా సంక్షేమం సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశారు. నూతన కమిటీ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు దూమల గంగారం మాదిగ, బోనగిరి కిషన్ మాదిగ, కాశవతుల లక్ష్మీరాజ్యం మాదిగ తదితరుల సమక్షం లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లింగంపల్లి నరేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా ముక్కినపల్లి గంగా నరసయ్య మాదిగ, మారంపల్లి వినోద్ మాదిగలను ఎంపిక చేశారు.ఎంఎస్పీ కోరుట్ల మండల అధ్యక్షుడిగా శనిగారపు రాజయ్య, ఉపాధ్యక్షులుగా జాగర్ల రాజయ్య మాదిగ, నూతపల్లి గణేష్ మాదిగ, మారంపల్లి భూమయ్య మాదిగ, గంగాధర్ మాదిగ, శనిగారపు వినోద్ మాదిగ, జాగర్ల మహేష్ మాదిగ, జాగర్ల శేఖర్ మాదిగ, నరేష్ జాగర్ల మాదిగ, గంగరాజం, మంతెన గంగ నరసయ్య, శంకర్, కొంద్ర లక్ష్మణ్, కొమ్మి శేఖర్, బంగారి రాజంను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.